నేను-తాను (I-ego and Self)

చరణము ౧ (Stanza 1):

నేను నేనై లేనిదే
తానే తానై వెలిగేనే
తనను వెతికి తనలో నిలువుటకై
నేను తనలో కలిసేనే

చరణము ౨ (Stanza 2):

నేను తనలో కలవగానే
నేను తాను అబేధమై
తానే తానే తత్వమై
తానే తానై వెలిగేనే

చరణము ౩ (Stanza 3):

వెలిగే తాను కలిసిన నేను
వివరించుటకు ఏమియు లేక
ఊరికే ఉండక ఒక్కటిగా
ఊరికే ఆడుటకు నేనులేచెనే

చరణము ౪ (Stanza 4):

తనను విడిచి పరుగెత్తి
నేనై ఒకటి లేవగానే
ఊరికే దేహము కనబడెనే
ఊరికే జగత్తు కనబడెనే

చరణము ౫ (Stanza 5):

దేహము జగత్తు కనబడగానే
దేహము జగత్తు సత్యమని
దేహమై ఉండి జగత్తును చూసి
భోగించుటకు మనసొక్కటి లేచెనే

చరణము ౬ (Stanza 6):

మనసొక్కటిలేచి భోగించెనే
దేహమై ఉండి ఆనందించెనే
జగత్తును ఆస్వాదించి సంతోషించేనే
ఉన్నదొక్కటిని మరిచేనే

చరణము ౭ (Stanza 7):

ఉన్నదొక్కటిని మరవగానే
భోగించిన మనసు విలపించెనే
ఆదండించిన దేహము వాడేనే
చేదుగా జగత్తు మారెనే

చరణము ౮ (Stanza 8):
వాడిన దేహము విలపించిన మనసు
జగత్తు చేదని తెలుసుకొనెనే
కారణం వెతికి కలవర పడెనే
గురు పవిత్ర పాదాలను కోరెనే

చరణము ౯ (Stanza 9):

గురుపాదాలను కోరగానే
పూవుటకు నామము లభించెనే
నామము గురుసేవయు చేరి
మన మనసు నిర్మలమైయెనే

చరణము ౧౦ (Stanza 10):

మన మనసు నిర్మలమవగానే
మన గురు అనుగ్రహము లభించెనే
నేను తాను ఏకమై
తానై యున్నదను గ్రహించెనే

ఓం తత్ సత్

Credits:

- Smt. Vasavi Annavarapu for reviewing and providing suggestions to the translation draft
- Smt. Deepa Ramanathan for Telugu Translation of the Original Tamil composition by Shree Mata Swadhaa Devi.